క్లుప్తంగా

నేడు రెండు మండలాల్లో మంత్రుల పర్యటన

దేవరపల్లి: రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ (వేణు) ఆదివారం గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి, గోపాలపురం మండలాల్లో పర్యటిస్తారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శనివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు మంత్రులు దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారన్నారు. గ్రామంలోని 50 మంది పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేస్తారని చెప్పారు. పాత్రికేయుల సమావేశం అనంతరం గోపాలపురంలో తహసీల్దార్ కార్యాలయ, గ్రామ సచివాలయ, వైఎస్సార్ రైతుభరోసా కేంద్రం భవనాలను మంత్రులు ప్రారంభిస్తారని వివరించారు. రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, కలెక్టర్ కె.మాధవీలత, పలువురు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలోని పాల్గొంటారని చెప్పారు.

నూతన భవనాలను పరిశీలించిన జేసీ తేజ్ భరత్



గోపాలపురంలో ప్రభుత్వ నూతన భవనాన్ని పరిశీలిస్తున్న జేసీ తేజ్ భరత్

గోపాలపురం: గోపాలపురంలో కొత్తగా నిర్మించిన తహసీల్దార్, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను శనివారం జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం ఈ భవనాలను ప్రారంభించనున్నారు. రూ.కోటి వ్యయంతో తహసీల్దార్ కార్యాలయ భవనం, రూ.70 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను నిర్మించారు. అక్కడి ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈయన వెంట కొవ్వూరు ఆర్డీఓ ఎస్.మల్లిబాబు, తహసీల్దార్ బి.రవీంద్రనాథ్, ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి ఉన్నారు.

నేడు కొనుగోలు కేంద్రాల సేవలు

ఉండ్రాజవరం: సెలవు రోజుల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఎంపీడీఓ ఎ.శ్రీనివాసు శనివారం తెలిపారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఆదివారం వంటి సెలవు రోజుల్లో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

3,562 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

కొవ్వూరు: ఇప్పటివరకూ మండలంలోని 15 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,562 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని మండల వ్యవసాయాధికారి ఎ.గంగాధరరావు వెల్లడించారు. రైతుల వద్ద నుంచి ఇప్పటి వరకూ ఎకరానికి 79 సంచులు (బస్తా 40 కిలోలు) మాత్రమే కొనుగోలు చేశామన్నారు. ఇప్పటి నుంచి 88 సంచులు (బస్తా 40 కిలోలు) చొప్పున కొనుగోలుకు వీలు కల్పించినట్టు శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు గ్రేడ్ ఏ రకానికి రూ.2,060, కామన్ రకానికి రూ.2,040 చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. మండలంలో ఈ రబీలో 10,400 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగైతే ఇంతవరకూ 5,860 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీరామా సొసైటీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో గంగాధరరావు పరిశీలించారు.

చలివేంద్రం ప్రారంభం

నల్లజర్ల: మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దూబచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం ఉదయం మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ కూలింగ్ నీటి చలివేంద్రాన్ని ఆ సంస్థ సీనియర్ సభ్యుడు అప్పసాని లక్ష్మణస్వామి ప్రారంభించారు. ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షులు గుళ్ళపూడి వెంకటరత్నం, జిల్లా నియంత్రణ కమిటీ చైర్మన్ కండెపు వెంకటసూర్యానారాయణ, భోగవల్లి వెంకటసుబ్బారావు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, దావులూరి చిరంజీవి, తాతిన సత్యనారాయణ, అప్పసాని రామారావు, కూచిపూడి ఉదయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకారం



అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిరిధర్

తాళ్లపూడి: తాడిపూడి సొసైటీ త్రీమెన్ కమిటీ సభ్యులు శనివారం ఆ సొసైటీ కార్యాలయం వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. సొసైటీ అధ్యక్షుడిగా మండిగ గిరిధర్, కమిటీ సభ్యులుగా నామా ప్రకాశం, బాసుమళ్ల బ్రహ్మయ్య ప్రమాణం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నామా గోపాలం, సొసైటీ కార్యదర్శి బొర్రా రామచంద్రం, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ యాళ్ల బాబురావు, కొలుకుల వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్

- మసీదుల్లో ముస్లింల ప్రత్యేక నమాజు
- పేదలకు దానధర్మాలు



నిడదవోలు ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు చేస్తున్న ముస్లింలు

నిడదవోలు రూరల్: శుక్రవారం రాత్రి నెలవంక దర్శనంతో ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం ముగిసింది. నెల రోజుల ఉపవాసాల అనంతరం ఈద్‌ఉల్ ఫితర్ (రంజాన్) పండగను నిడదవోలు పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వారు తమ సంప్రదాయ పద్ధతిలో ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. నిడదవోలు ఈద్గా వద్ద, సమిశ్రగూడెం పెద్ద మసీదు వద్ద, తాడిమళ్ల, కోరుమామిడి గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఖురాన్ కంఠస్థం చేసిన గురువులను కానుకలు, నూతన వస్త్రాలతో సత్కరించారు. పేదలకు, దానధర్మాలు చేశారు. అన్ని మసీదుల్లో ముస్లిం భారీ సంఖ్యలో నమాజుల్లో పాల్గొన్నారు.

కొవ్వూరు: నెల రోజుల పాటు నిష్ఠగా ఉపవాస దీక్షలు పాటించిన ముస్లింలు రంజాన్ పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించిన ముస్లింలు ఉదయాన్నే మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. పట్టణంలోని జామియా మసీదు, ఇందిరమ్మ కాలనీలోని మర్కస్ మసీదు, కాపవరంలోని సాలార్ మజీదులలోను, ఐ.పంగిడిలోను వారు ప్రార్థనలు చేశారు. కాపవరంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్, గ్రామపెద్దలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పలువురు ముస్లింలు పేదలకు దానాలు చేశారు. స్నేహితులకు బంధువులకు పాయసం, సేమియా పంచారు.

చాగల్లు: రంజాన్ కావడంతో శనివారం మండలంలోని మసీదులన్నీ ముస్లింల ప్రార్థనలతో కళకళలాడాయి. దారవరంలోని బిలాల్ మసీదులో అధిక సంఖ్యలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చాగల్లు ఈద్గాలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చాగల్లు జామియా మసీదులోను, మీనానగరం, బ్రాహ్మణగూడెం, చంద్రవరం గ్రామాల మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తాళ్లపూడి: ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని మండలంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తాళ్లపూడిలోని మస్‌జీద్ ఎ అబూబాకర్ నుంచి వారు ప్రక్కిలంక ఈద్గాకు ర్యాలీగా వెళ్లి నమాజు చేశారు. అనంతరం వృద్ధులకు, పేదలకు దానాలు చేశారు. వేగేశ్వరపురంలోని మస్‌జీద్ ఏ నూర్‌లోను, అన్నదేవరపేటలోను ఉదయం నుంచి ముస్లింలు ప్రత్యేక నమాజులో పాల్గొన్నారు. ఇమామ్ ఖురాన్‌లోని సందేశాలు వినిపించారు. ముస్లింలకు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రెసిడెంట్ అబ్దుల్ రహీమ్ సర్దార్, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో ఉండ్రాజవరం, వేలివెన్ను, చిలకపాడు, మోర్త, చివటం గ్రామాల్లో ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గోపాలపురం: స్థానిక జామియా మసీదు వద్ద మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే సికిందర్, కరిచర్లగూడెంలో సర్పంచ్ పఠాన్ అన్సర్ బాషా, చిట్యాల, హుకుంపేట, కొవ్వూరుపాడు, దొండపూడి గ్రామాల మసీదుల్లో అక్కడి ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేదలకు దుస్తులు, నగదు అందజేశారు.

జగనన్నతోనే ముస్లింలకు మేలు



దొరసానిపాడులో ముస్లింలతో కలసి నమాజు చేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో ముస్లింలకు మేలు చేసింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని దొరసానిపాడు, దేవినేనివారిగూడెం, తిరుమలంపాలెం, పంగిడిగూడెం, ఐఎస్.రామానుజాపురం గ్రామాల్లో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దొరసానిపాడు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి ముస్లింలతో కలసి ఈద్గా స్థలంలో నమాజు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ ముస్లింలకు ఈద్గా స్థలం, హిందువులకు జాతర జరుపుకునే స్థలాన్ని అధికారికంగా కేటాయించిన ఘనత తమదేనన్నారు. తమకు ఈద్గా స్థలం దక్కడానికి సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు కృషి చేశారన్నారు. అనంతరం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తలారి, పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, డీసీఎంఎస్ డైరెక్టర్ జీవీ కృష్ణారెడ్డి, బొండాడ వెంకన్నబాబు,ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

మంత్రి వనితను కలసిన వైఎస్సార్ సీపీ యువ నేత గణేష్



కొవ్వూరులో జక్కంపూడి గణేష్‌ను సత్కరించిన హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కో–ఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన జక్కంపూడి గణేష్ శుక్రవారం కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో హోం మంత్రి తానేటి వనితను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి వనిత ఈ సందర్భంగా గణేష్‌కు శాలువా కప్పి సత్కరించారు. రానున్న రోజుల్లో పార్టీ యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో యువత భాగస్వాములు అయ్యేలా కృషి చేయాలని గణేష్‌కు సలహా ఇచ్చారు. పార్టీ యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు రీజియన్ పరిధిలోని జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నానని గణేష్ తెలిపారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రీజినల్ కో–ఆర్డినేటర్ ఆనంద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వర్జీనియా పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించండి

గోపాలపురం: వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గోపాలపురానికి చెందిన రైతులు శనివారం బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావును రాజమహేంద్రవరంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని స్థానిక వరసిద్ది వినాయక రైతు సంఘం అధ్యక్షుడు ఇల్లూరి పెంటలరాజు చెప్పారు. వర్జీనియా పొగాకు సాగుకు అవసరమైన డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు, ఇతర పనిముట్లను సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించాలని, పొగాకు సరాసరి రేటు కిలోకు రూ.199 కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. పొగాకు బోర్డులో చర్చించి తగిన న్యాయం చేస్తామని ఎంపీ తమకు హామీ ఇచ్చినట్లు రైతులు పెంటలరాజు, వుండవల్లి సూర్యచంద్రప్రసాద్, అన్నంరెడ్డి సోమరాజు, జుజ్జవరపు ప్రసాద్ తెలిపారు.

ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నాం



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందించడంతో పాటు వైఎస్సార్ జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి ఇళ్లే కాకుండా అనేక గ్రామాలను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. వైఎస్సార్ సీపీ నిడదవోలు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని సూరాపురం గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ సూరాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వద్దిరెడ్డి శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: చాగల్లు మండలం బ్రాహ్మణగూడేనికి చెందిన 20 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు శనివారం రాత్రి రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులమై తాము పార్టీలో చేరుతున్నట్టు వారు ప్రకటించారు. పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండలశాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి మోదుగులమ్మ జాతర

- ముస్తాబైన తాళ్లపూడి గ్రామం
- నేడు భారీఎత్తున అమ్మవారి గ్రామ సేవ



మోదుగులమ్మ వారు

తాళ్లపూడి: మోదుగులమ్మ జాతర మహోత్సవాలు తాళ్లపూడిలో ఆదివారం ప్రారంభం అవుతున్నాయి. ఈ నెల 25వ తేదీ వరకూ మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గోదావరి నది అందించిన గ్రామ దేవతగా మోదుగులమ్మ వారు ప్రసిద్ధి చెందారు. జాతరను పురస్కరించుకుని భారీ ఎత్తున విద్యుత్తు లైటింగ్ ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులైన మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు, జడ్డు శ్రీను, నక్కా చిట్టిబాబు, గుండుబోగుల ప్రసాద్, బండారు నాగేశ్వరరావు, రామిశెట్టి గోపి, సింహాద్రి జనార్దన్, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, వంబోలు పోశిబాబు, మైగాపుల సంపతిరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సుమారు వందేళ్ల క్రితం గోదావరి నదిలో అమ్మవారి శిలా విగ్రహం జాలర్లకు లభించిందని చెబుతారు.మోదుగులమ్మ వారికి గ్రామానికి చెందిన ఆకుర్తి వంశీకులు పుట్టింటి వారిగాను, గోలి వంశీకులు అత్తింటి వారిగాను వ్యవహరిస్తున్నారు. శుక్రవారం అమ్మవారిని నిలబెట్టారు. గరగ నృత్యాలు, కేరళ వాయిద్యాలు, కాంతారా, నల్లమల, అఘోరా ట్రూపుల నృత్యాలు, బాణసంచా కాల్పులతో ఆదివారం అమ్మవారి గ్రామసేవ అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సోమ, మంగళవారాల రాత్రి సినీ ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీ.

జాతరలో శాంతిభద్రతల సమస్య రానీయ వద్దు

తాళ్లపూడి: తాళ్లపూడిలో ఆదివారం నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతున్నందున శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ అన్నారు. గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, జాతర కమిటీ తాళ్లపూడి పోలీస్ స్టేషన్ వద్ద శనివారం డీఎస్పీ సమావేశం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో జాతర జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ రమణ, ఎస్సై కె. వెంకటరమణ, నాయకులు నామన పరమేశ్వరరావు, నక్కా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై చర్యలు

- పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నాగార్జునరెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిల్లుల్లో తనిఖీలు



సమిశ్రగూడెం వద్ద గోనె సంచులను పరిశీలిస్తున్న నాగార్జునరెడ్డి, అధికారులు

నిడదవోలు రూరల్: రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వి.నాగార్జునరెడ్డి హెచ్చరించారు. మండలంలోని సమిశ్రగూడెం రైతు భరోసా కేంద్రం వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను, సమీప రైస్ మిల్లులను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రబీలో ధాన్యం సేకరణకు వీలుగా గోనెసంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ధాన్యం లోడింగ్, రవాణా చార్జీల చెల్లింపునకు వెంటనే ఆన్‌లైన్ చేయాలని ఆర్‌బీకే సిబ్బందికి సూచించారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎదురవుతున్న సాధక బాధకాలను నాగార్జునరెడ్డి అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ ఎం.గంగరాజు, ఏవో జి.సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, వీఆర్వో ఎం.వెంకట్రావు, అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లు శివనాగు, మాధవన్ పాల్గొన్నారు.

చేతిరాత పోటీలో ప్రియాంకకు ప్రథమ బహుమతి



ఆరోగ్యశ్రీ సీఈఓ హరేంద్ర ప్రసాద్ నుంచి బహుమతి అందుకుంటున్న విద్యార్థిని ప్రియాంక

గోపాలపురం: కొవ్వూరుపాడు అల్లూరి బాపినీడు జెడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థిని జొన్నకూటి ప్రియాంక జాతీయ చేతిరాత పోటీలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్టు హెచ్‌ఎం జేవీ శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ చేతి రాత దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 23న ఆదే పాఠశాలలో గోపాలపురం మండల స్థాయిలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. అమ్మఒడి హ్యాండ్ రైటింగ్, కొరియోగ్రఫీ విభాగాల్లో ప్రియాంక ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈనెల 20న విజయవాడ నలంద విద్యానికేతన్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ విభాగం సీఈఓ ఎంఎన్ హరేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆమె బహుమతి స్వీకరించింది.

చేతిరాతపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

నల్లజర్ల: పుస్తక పఠనంపై ఉన్న ఆసక్తి హ్యాండ్ రైటింగ్‌పై ఉండడం లేదని లయన్స్ క్లబ్ దూబచర్ల శాఖ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు.అందుచేత ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్‌పై వర్క్ షాపులు నిర్వహించాలని సూచించారు. ఇండియన్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో దూబచర్లలో శనివారం హ్యాండ్ రైటింగ్ బుక్, బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇండియన్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ సీహెచ్ పవన్ మాట్లాడుతూ తమ అకాడమీ ద్వారా 30 రోజుల్లో ప్రతి విద్యార్థి చేతి రాతను అందంగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో చీమకుర్తి కృష్ణప్రసాద్, దూబగుంట్ల రాజారావు, నెక్కంటి వెంకటేష్, కెల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

దేవరపల్లి: పార్డ్ ఇండియా ఆధ్వర్యంలో జయరాం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మండలంలోని యర్నగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్డ్ ఇండియా సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమం లో సంస్థ గౌరవాధ్యక్షుడు కారుమంచి గణేష్, అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ప్రతినిధులు సుంకవల్లి సత్తిరాజు, ఎంపీటీసీ సభ్యులు బొంతా చినబాబు, దుగ్గిరాల రత్నాజీ, పలువురు సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

27 నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

దేవరపల్లి: స్థానిక శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి మే నెల ఒకటి వరకు వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 30వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీనివాస కల్యాణం, మే ఒకటి సాయంత్రం 6 గంటల నుంచి శ్రీపుష్పయాగం, ఏకాంత సేవ, 2వ తేదీ ఉదయం 11 గంటల నుంచి అన్న సమారాధన జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

WANTED TEACHERS

Pre-Primary - Female Teachers - 4 (to teach all subjects)
Vice - Principal - 1 (Female)
Primary - Female Teachers - 4 (to teach all subjects)
Vice - Principal - 1 (Female)
HIGH SCHOOL 6th , 7 th
HINDI - 1, MATHS - 1, SOCIAL - 1, ENGLISH - 1
HIGH SCHOOL (8th , 9th, 10 th)
HINDI - 1, MATHS - 1,
P.S - 1, COMPUTER & DTP OPERATOR -1
Preference will be given to Experienced. Fluent in English. Trained Teachers salary is not a constraint for the right- candidates
Send your resume to:-
pericherla.prkraju@gmail.com
or whats app. 8985985259
Walk in interviews on April 30th , May 1st, 2nd. Time..8:00am to 5:00pm
SWARNA BHARATHI E.M. HIGH SCHOOL,
DHARMAVARAM -KOVVUR MANDAL - E.G. DIST-



यूनियन बैंक | Union Bank of India | Andhra | Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల అమ్మకం నోటీసు

... వేది. 25.05.2023 ఆన్‌లైన్ ఈ–వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

తణుకు బ్రాంచ్ (49970) — ఫోన్ : 08819-228699 (డి), 223299

1) ఋణగ్రహీత పేరు : శ్రీ కోళ్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి : నరసింహ మూర్తి, డి.నెం. 4-11-1, కొండాలమ్మ పుంత రోడ్, సంధ్యా వృద్ధాశ్రమం దగ్గర, 10వ వార్డు, తణుకు.
బకాయి మొత్తం : రూ.16,21,284/- మరియు రూ. 13,11,310/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు, 10వ వార్డు, సంధ్యా వృద్ధాశ్రమం దగ్గర, కొండాలమ్మ పుంత రోడ్డు, ఆర్ఎస్ నెం. 390/4, 390/5, డి.నెం. 4-11-1, ... ప్లాటు నెం.21 లో 229.75 చ.గజముల విస్తీర్ణం నందు 2500 చ.అ.ల విస్తీర్ణం గల నివాసయోగ్యమైన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ...
హద్దులు : తూర్పు : 30 అడుగుల రోడ్, పడమర: ప్లాటు నెం.23 యొక్క స్థలం, దక్షిణం : ప్రహరీ గోడ, ఉత్తరం : ప్లాటు నెం.22 యొక్క స్థలం.
రిజర్వు ధర : రూ.94,95,000/- — ధరావత్తు : రూ.9,49,500/-

ఉండ్రాజవరం బ్రాంచ్ — ఫోన్ : 08819-227022

2) ఋణగ్రహీత పేరు : శ్రీ పెదపట్ల శ్రీనివాస రావు (దరఖాస్తుదారు), తండ్రి : చింతన్న, డి.నెం. 3-184, వెంకటనారాయణనగర్, పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534216. మరియు శ్రీమతి పెదపట్ల లలిత (సహ–ఋణగ్రహీత), భర్త : పెదపట్ల శ్రీనివాస రావు, డి.నెం.3-184, వెంకటనారాయణనగర్, పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534216. శ్రీ వెంకట వీర నాగేశ్వర రావు (హామీదారు), తండ్రి సూరయ్య, డి.నెం.36-24-12, ... కాలేజ్ రోడ్డు, గోసులమ్మ గుడి వీధి ప్రక్కన, రాజమండ్రి-533101.
బకాయి మొత్తం : రూ.22,20,045.67 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, ... ఉండ్రాజవరం మండలం, కె.సావరం గ్రామపంచాయతీ ప్రాంతం, కె.సావరం గ్రామం, ... ఆర్ఎస్ నెం. 32/2లో మొత్తం గా ఎకరాలు 2-16 సెంట్లలోని 26 సెంట్లు ... ఏఆర్ నెం.29 తేది. 19.07.1999 ... డోర్ నెం: 2-311, ప్లాట్ నెం 185 ... 156 ... ప్లాట్ల నం. 164 చ.గజాల విస్తీర్ణంలో నెం:19 మొత్తం 320 చ.గజాల స్థలం.
షెడ్యూల్ ఎ హద్దులు : ఉత్తరం : 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్, తూర్పు : ప్లాటు నెం.18 యొక్క మిగిలిన భూమి, దక్షిణం : ప్లాటు నెం.లు 16 & 17 పడమర : ... ప్రసాద్ గారి యొక్క ఖాళీ స్థలం మరియు ప్లాటు నెం.లు 20 & 21.
ఈ హద్దులలో మొత్తం 320 చ.గజాల ... 36 ...
బి షెడ్యూలు : పైన ఎ షెడ్యూలులో రాయల్ టవర్స్ అను పేరు మరియు స్టైల్ గల అపార్ట్‌మెంట్ భవన నిర్మాణము నందు ఫ్లాట్ నెం. 402 లోని 4వ అంతస్తులో 2 బెడ్‌రూమ్స్ గల ...
ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : 7 అడుగుల వెడల్పు గల కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం : 4 అడుగుల వెడల్పు గల కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై.
పై హద్దుల లో ఫ్లాట్ నెం.402 నందు ఆర్‌సిసి రూఫ్ కలిగిన 2 బెడ్‌రూమ్‌లు కలిగి మొత్తం 1100 చ.అ.ల విస్తీర్ణం. కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ 96 చ.అ.లు ... 102 చ.అ.ల విస్తీర్ణం మరియు అన్ని ... హక్కులతో సహా.
రిజర్వు ధర : రూ.28,00,000/- — ధరావత్తు : రూ.2,80,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 25.05.2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన ... https://ibapi.in ... www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు ... ఇ–వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 21.04.2023, ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా